ANDHRA JYOTHI

19 APR 2020

## కరోనా నియంత్రణపై అప్రమత్తంగా ఉన్నాం

### ▸▸ పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి

యానాం, ఏప్రిల్ 18: కరోనా వైరస్ నియంత్రణపై పుదుచ్చేరి ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు. ఆయన శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పుదుచ్చేరిలో ఇప్పటివరకు ఆరు పాజిటివ్ కేసులు నమోదు కాగా వాటిలో ఇద్దరు కోలుకుని ఆస్పత్రినుంచి డిశ్చార్జ్ అయ్యారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే ఒక ప్రత్యేక టీమ్ ఇంటింటా సర్వే చేస్తోందన్నారు. 2,35,474 కుటుంబాల్లో 9లక్షలమందిని విచారించినట్టు తెలిపారు. యానాం, కారైకాల్ ప్రాంతాల్లో ఒక్క పాజిటివ్ కేసు నమోదు కాలేదన్నారు.

PRAJA SAKTHI

19 APR 2020

## యానాంలో పోలీసులు అప్రమత్తం

**యానాం :** 20 నుంచి నిబంధనలు సడలింపుతో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై పోలీసులు అప్రమతమత్తమయ్యారు. శనివారం స్థానిక ఎస్‌పి కార్యాలయంలో యానాం నియోజకవర్గంలో ఆక్వాకల్చర్ చేస్తున్న రైతులతో ఎస్ఎస్‌పి నల్లం కృష్ణరాయబాబు, ఎస్‌పి భక్తవత్సలం సమావేశమయ్యారు. సిఐ గూటం శివ గణేష్, ఆక్వా రైతులు మల్లాడి సత్తిబాబు, శంకర్ పాల్గొన్నారు.